## ఘనంగా జెడ్పీటీసి నాగం కుమార్ జన్మదిన వేడుకలు



**చందుర్తి మండల్, జూన్ 15 (మన వార్త ప్రతినిధి ముఖేష్):**
చందుర్తి మండల కేంద్రంలో స్థానిక జడ్పీటీసి నాగం కుమార్ జన్మదినం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం మహా ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చందుర్తి జెడ్పీటీసి నాగం కుమార్ జన్మదినం మండల కేంద్రంలో కేకు కోసి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగిందన్నారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులతో ఇంకా ఉన్నత పదవులు ఎన్నో పొందాలని వేములవాడ రాజన్నను కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉపాధి హామీ కూలీల పాత బకాయిలు చెల్లించాలి



**శంకరపట్నం,జూన్15(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కాచాపూర్ గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పర్యటనలో భాగంగా శనివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు సందర్శించారు.ఈ సందర్భంగా వారు కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఆరువారాల నుండి కూలీ డబ్బులు రావడంలేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే పాత బకాయిలు అందించాలని అన్నారు.పని ప్రదేశాలలో తాగునీటి సౌకర్యం,టెంటు మెడికల్ కిట్టు,సదుపాయాలు కల్పించాలని సమ్మర్ అలోవెన్స్ ఇవ్వాలని అదేవిధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా 600 రోజు కూలి,200 రోజులు పని దినాలు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పక్షాన ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో నాగరాజు, బాబు,మల్లేశం,సంపత్,ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## మందమర్రిలో ఘనంగా టిడిపి అధ్యక్షులు సంజయ్ జన్మదిన వేడుకలు



**మంచిర్యాల్ జూన్ 15 ( మన వార్త )**
మందమర్రి పట్టణంలో విద్యార్థులకు పనులు స్వీట్లు పంపిణీ. పెద్ద పెల్లి పార్లమెంటు టిడిపి అధ్యక్షులు బి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు శనివారం స్థానిక మనోవికాస్ మానసిక వికలాంగుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన కేకు నుటిడిపి పట్టణ అధ్యక్షుడు వాసాల సంపత్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు అనంతరం విద్యార్థులకు పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి దాని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్న అల్వాల్ పోలీస్...




**మల్కాజ్గిరి జిల్లా అల్వాల్ (మన వార్త ప్రతినిధి:అంతోని)**
మల్కాజ్గిరి జిల్లా అల్వాల్ సర్కిల్ లోని మచ్చ బొల్లారం లో తెలంగాణ ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డ్ ఉన్న పేదవాళ్ళకి ఉచితంగా ఇచ్చే పిడిఎస్ బియ్యాన్ని ఒక అశోకా లైలాండ్ మరియు ఆటోలో సుమారు 28 క్వింటల్ల బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా అల్వాల్ పోలీస్ మచ్చ బొల్లారం నందు పట్టుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ముగ్గురు వ్యక్తులలో బిక్షపతి అనే వ్యక్తి తప్పించుకుని పారిపోయాడు. పట్టుబడిన ఇద్దరు వ్యక్తుల పేర్లు ఇస్లావత్ పాండు మరియు కేతావత్ బధ్య. వీరిద్దరూ బొమ్మలరామారం గ్రామం జీవరాల తండా కి చెందిన గుర్తించారు. అల్వాల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.
..

## జర్నలిస్ట్ సంతోష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ, జూన్ 15 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాజన్న సిరిసిల్లా జిల్లా అధ్యక్షులు దండి సంతోష్ కుమార్ జన్మదినోత్సవం సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శనివారం తన నివాసంలో ఆత్మీయంగా శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రమాదవశత్తు మరణినించిన బ్యాంక్ ఖాతాదారునికి ప్రమాదబీమ అందజేసిన ప్రభుత్వ విప్ ...



**వేములవాడ, జూన్ 15 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
గాయత్రి కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు, వేములవాడ శాఖ యందు జరిగిన ఒక కార్యక్రమంలో, ప్రమాదవశాత్తు మరణించిన గాయత్రి బ్యాంకు యొక్క ఖాతాదారుడైన చింతలతనం రాజలింగం మొక్క కుటుంబ సభ్యులకు 1 లక్ష రూపాయల చెక్కును పంపిణీ చేశారు. మృతులకి ది గాయత్రి కో–ఆపరేటివ్ ఐర్బన్ బ్యాంకు యందు గల గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాపై గల ప్రమాదబీమా సౌకర్యం ద్వారా నామిని అయిన అతని కొడుకు చింతలతనం లింగమూర్తి కి 1 . లక్ష రూపాయల చెక్కును శ్రీ అది శ్రీనివాస్ వేములవాడ. –నియోజకవర్గం ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ మరియు ఎ.జి.ఎమ్ శ్రీ సి.హెచ్ వంశీ కృష్ణ, బ్రాంచి మేనేజర్ జి. గజేంద్ర, చేతులమీదుగా అందజేశారు.ఈ సందర్భంగా శ్రీ ఆది శ్రీనివాస్ వేములవాడ నియోజకవర్గం ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఖాతాదారులకు కనీస డిపాజిట్తోనే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ పేద మరియు మధ్య తరగతి వినియోగదారులకు ప్రమాద భీమా కల్పిస్తూ వారికి అండగా ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. ఏటీఎం లలో నగదు అన్ని వేళలా అందుబాటులో ఉంచడం ద్వారా వేములవాడ మరియు పరిసర ప్రాంత ప్రజల నగదు అవసరాలను తీరుస్తుందని, ఇపుడు బ్యాంకింగ్ కరెస్పాండెంట్లను నియమించి బ్యాంకింగ్ సేవలను అందించడం ద్వారా వేములవాడ పరిసర గ్రామ ప్రజలకు మరింత చేరువయ్యారని అన్నారు.ప్రమాదవశత్తు మరణినించిన బ్యాంక్ ఖాతాదారునికి ప్రమాదబీమ అందజేసిన ప్రభుత్వ విప్ అది..

## రైతులకు పీఎం కిసాన్ యోజన పథకం ఓ వరం..

- వర్చువల్ ప్రోగ్రామ్ కు హాజరుకానున్న కేంద్రమంత్రి సోమన్న...
- జమ్మికుంట లో జరిగే ప్రోగ్రాంలో రైతులు పాల్గొనండి..
- బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి...



**జమ్మికుంట, జూన్ 15( మన వార్త ప్రతినిధి):**
ప్రధానమంత్రి కిసాన్ సమ్మన్ నిధి యోజన పథకం రైతులకు ఓ వరం లాంటిదని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. ప్రధాని మోదీ కిసాన్ సమ్మేళన్ ప్రోగ్రాం నేపథ్యంలో భాగంగా ఈ నెల 18 న జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం లో వర్చువల్ గా జరిగే కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను స్థానిక బిజెపి నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18న వారణాసిలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరవుతున్న కిసాన్ సమ్మేళన్ ప్రోగ్రాం దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాలలో వర్చువల్ గా నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయనీ తెలిపారు. ఈ కార్యక్రమం జమ్మికుంట పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర జల, రైల్వే సహాయక మంత్రి వి సోమన్న హాజరవుతారని తెలిపారు.ముఖ్యంగా 17వ విడుత కిసాన్ సమ్మన్ నిధి యోజన నిధులు విడుదల చేయడం జరిగిందని, విడతలవారికి సంబంధించిన ఫైల్ పైనే మూడోసారిగా ప్రధానమంత్రి మోడీ సంతకం చేశారని గుర్తు చేశారు. ముఖ్యంగా మిలియన్ల రైతులకు పెట్టుబడి కోసం ఇబ్బంది పడకుండా కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అందిస్తుందన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సమయం ప్రారంభం కావడంతో రైతులకు పెట్టుబడికి ఇది బాగా ఉపయోగపడుతుందన్నారు. జమ్మికుంటలో జరగబోయే కార్యక్రమానికి రైతులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్తలు వెంకటేశ్వర రావు ,ప్రభాకర్, అనిల్, ప్రశాంతి, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జిల్లా కిషన్ మోర్చా మాడుగుల సమ్మిరెడ్డి, జమ్మికుంట మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, పల్లపు రవి, దొంతల రాజకుమార్, పరిపెల్లి కొండల్ రెడ్డి, కైలాసకోటి గణేష్, మోతే స్వామి ,అప్పం మధు యాదవ్, ఇటుకల స్వరూప, భీమిలి కిషన్ రావు, మోడం రాజు, గిరవని విజేందర్, మేక సుధాకర్ రెడ్డి, రాచపల్లి ప్రశాంత్, గర్రెపల్లి నిరుపా రాణి, దేవులపల్లి నవీన్, బచ్చు శివకుమార్, రవీందర్ బద్రి, యాంసాని సమ్మయ్య, కొండపర్తి ప్రవీణ్, రాపర్తి ప్రవీణ్, కే స్వరూప, రాపర్తి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ విద్య సంస్థల ఫీజు దోపిడీని అరికట్టాలి




**–విద్యాసంస్థల్లో స్టేషనరీ అమ్మకాలపై చర్యలు తీసుకోవాలి**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 15 (మన వార్త ప్రతినిధి పాలుగున)**
సుజాతనగర్ కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల ఫీజు దోపిడీ ని అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గూగులోత్ వంశీ డిమాండ్ చేశారు. ఫీజు దోపిడీని అరికట్టాలినీ, విద్యాసంస్థల్లో స్టేషనరీ అమ్మకాలపై చర్యలు తీసుకోవాలినీ, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలినీ డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక %వీజూ% కార్యాలయంలో విద్యాశాఖ అధికారి జుంకీలాల్ గారికి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు వంశి మాట్లాడుతూ విద్యా సంవత్సరం పున ప్రారంభమైనందు న ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి తక్షణమే పాఠ్యపుస్తకాలు యూనిఫాంలో విద్యార్థులకు అందజేయాలని డిమాండ్ చేశారు. విద్యా హక్కు చట్టం నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధిక ఫీజులు వసూలు చేయడమే కాక విద్యార్థులకు అవసరమైన స్టేషనరీ మొత్తం తమ దగ్గరే కొనాలని షరతులు పెడుతున్నారని వాటిని తమ ఇష్టానుసారంగా అధిక రేట్లకు అమ్ముతున్నారని తక్షణమే ఈ అమ్మకాలపై విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టకపోతే ప్రత్యక్ష ఆందోళనలకు ఏఐఎస్ఎఫ్ సిద్ధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాణోత్ బాలాజీ , వినయ్, నవీన్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల హక్కుల పోరాట సమితి డిమాండ్..




**మల్కాజ్గిరి జిల్లా (మన వార్త ప్రతినిధి:అంతోని)**
మల్కాజ్గిరి జిల్లా నేరేడ్ మెట్ అంబేద్కర్ భవన్ లో వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్.వినయ్ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సదస్సు నిర్వహించడం జరిగింది.వికలాంగుల పెన్షన్ రూ.6000/– తక్షణమే అమలు చేయాలన డిమాండ్ చేస్తూ జిల్లా సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కో.ఛైర్మెన్ ఎల్.గోపాల్ రావు రాష్ట్ర అధ్యక్షులు కల.జంగయ్య రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎరుపాలి.మంగమ్మ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎం ఎస్ పి ఇంఛార్జి కేశాపాగ.రాంచందర్ మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వికలాంగుల పెన్షన్ రూ.6000 వృధులు వితంతువులు ఒంటరి మహిళల పెన్షన్ రూ.4000 వెలు చేస్తామని చెప్పి ఆరు నెలలు గడుస్తున్నా పెంచిన పెన్షన్ అమలు చేయకపోవడం దారుణమన్నారు.తక్షణమే పెన్షన్ అమలు చేయకపోతే ప్రభుత్వం పై తిరుగుబాటు చేస్తామని తెలిపారు.అదే విధంగా మహిళలకు ఉచితంగా బస్ సౌకర్యం కల్పించిన విధంగా వికలాంగులకు కూడా రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు..వికలాంగులకు ఇందిరమ్మ ఇండ్ల స్థలాలు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏం.అర్ పి.ఎస్ కళ మండలి అధ్యక్షులు బచ్చలికూర.స్వామి మాదిగ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధికరప్రతినిధి చందర్ మాదిగ వి.ఎచ్ పి.ఎస్ నాయకులు బి లక్ష్మి షేక్ షబానా అర్.మల్లేష్ అర్.రమేష్ కుమార్ జి.హజరత్ రెడ్డి .అబ్దుల్ జబ్బార్ .టి.నాగలింగం అర్.రేవతి తదితరులు పాల్గొన్నారు.

## గట్టిపెల్లి శివాలాల్– చిన్నమ్ దంపతులను ఘనంగా సన్మానించిన మరో ఓదెల నరేష్



**వేములవాడ జూన్ 15 ( మన వార్తా ప్రతినిధి)**
వేములవాడ రాజన్న ను దర్శించుకున్న హైదరాబాద్ నుండి వచ్చిన వికలాంగుడు గట్టిపెల్లి శివాలాల్– చిన్నమ్ దంపతులపై మరో వికలాంగుడు ఓదెల నరేష్ వేములవాడ రాజన్న దర్శనం అనంతరం రాజన్న పట్టువస్త్రముతో ఘనంగా సన్మానించిన మరో వికలాంగుడు ఓదెల నరేష్ దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకోవడానికి వస్తున్న అని వికలాంగుడు ఓదెల నరేష్ కు ఫోన్ చేయగా సానుకూలంగా స్పందించి వికలాంగుడు శివలాల్–చిన్నమ్ దంపతులపై ప్రేమాభిమానంతో వెంటనే వేములవాడ రాజన్న దర్శనం మరియు కోడె మొక్కుబడి దగ్గర ఉండి చేయించి తన అభిమానాన్ని చాటుకున్న వికలాంగుడు ఓదెల నరేష్ వేములవాడ రాజరాజేశ్వర స్వామి, కృపాకటాక్షాలతో వికలాంగుడు శివలాల్ చిన్మమ్ కుమారుడు హితేష్ వారు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నాడు .

# వర్షాలు కురువాలని కప్ప తల్లి ఆట..



**జమ్మికుంట, జూన్ 15( మన వార్త ప్రతినిధి):** వర్షాలు కురువాలని జమ్మికుంట అగ్రికల్చర్ ప్రైవేట్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జమ్మికుంట మండల అధ్యక్షులు అంబాల రజనీకాంత్ అధ్యక్షతన పట్టణంలోని ఫర్టిలైజర్ వీదిలో రోకలి బండ కు కప్పను కట్టికప్పతల్లి ఆట ఆడారు. వివిధ దుకాణాలదారులు కప్పకు బిందెలతో నీళ్ల పోశారు.ఈ సందర్భంగా అంబాల రజనీకాంత్ మాట్లాడుతూ వర్షకాలం మొదలై నెలరోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు వాన జాడలేదు, రైతులు పత్తి విత్తనాలు నాటి వాన రాక కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. వాణరుడు కరుణించి తొలకరి వాన కురవాలని ఆశతో ఎదురుచూస్తున్నారని అన్నారు.నాటిన విత్తనాలు మొలకెత్తక పోతే రైతులు నష్ట పోవాల్సి ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.రైతు క్షేమంగా ఉంటే రాజ్యం సుభిక్షంగా ఉంటుందని పూర్వకాలంలో పెద్దలు వర్షాలు కురవాలని కప్పతల్లి ఆట ఆడేవారని అదే విధంగా మేము కూడా కప్పతల్లి ఆట ఆడుతున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో యూనియన్ కమిటీ సభ్యులు వోల్లాల మురళి, యాదగిరి, సంపత్,దొడ్డి రాజు , చిరంజీవి, శ్రీనివాస్,సురేష్,రాజు కుమార్,నరేష్ ,రాజు,శ్రీకాంత్, రాజేష్ ,సంతోష్,ఐలయ్య, రాజకుమార్ ,రాజు, కుమారస్వామి , సుమంత్, సంతోష్, అజయ్ తదితరులు
పాల్గొన్నారు.

# గంజాయి మత్తు నుండి యువతకి విముక్తి కలిగించాలి



**–నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి: మహమ్మద్ షారుక్**

**శంకరపట్నం,జూన్15(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** గంజాయి విక్రయాలు చాప కింద నీరులా విస్తరిస్తున్నాయని మానకొండూరు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షారుక్ అన్నారు. ఈ సందర్భంగా షారుక్ మాట్లాడుతూ.. విద్యార్థులు యుక్త వయస్సులో విద్యాబుద్ధులు నేర్చుకొని ఉన్నత విద్య,ఉద్యోగాలు సాధించాల్సిన యువత గంజాయికి అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తును చేజేతుల నాశనం చేసుకుంటున్నారన్నారు. కుటుంబానికి మంచి పేరు తెస్తారని తల్లిదండ్రులు కలలు కంటుంటే వీరు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని, మండలలో ప్రతిరోజు పలు గ్రామాలలో రాత్రిపూట విచ్చలవిడిగా గంజాయి సేవిస్తున్నారన్నారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి రాత్రి వేళలో గస్తికాస్తు గంజాయి విముక్తి నుండి యువతను కాపాడాలని ఆయన కోరారు.

## మాలలపైన జరిగిన దాడిని ఖండించిన యస్.టి.మాదిగ జే.ఏ.సి. రాష్ట్ర ప్రధానకార్యదర్శి



**భద్రాద్రికొత్తగూడెం జిల్లా (మన వార్త ప్రతినిధి పాలుగున)** వనపర్తి జిల్లా,చిన్నంబావి మండలం,పెద్దతగడ గ్రామానికి చెందిన మాలకులానికి చెందిన వ్యక్తిపై అపనిందలు వేసి, వికక్షణ రహితంగా రక్తాలు వచ్చే విధంగా గాయపరిచి,హత్యాయత్నం చేసిన,అగ్రవర్ణ కుల అహంకారి,అదే గ్రామానికి చెందిన గౌనికాడి.సుధాకర్ పై యస్.సి.,యస్.టీ.కేసు పెట్టి,దళితులకు న్యాయం చేయాలని,ఆ దళిత కుటుంభానికి రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరిన మాదిగ జే.ఏ.సి. రాష్ట్ర జనరల్ సెక్రటరీ HVమోదుగు.జోగారావు, ఈసమావేశంలో మెంతిని.కొండలరావు, కొంగల.వినోద్ పాల్గొన్నారు.

# ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు..



**జమ్మికుంట, జూన్ 15( మన వార్త ప్రతినిధి):** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పుట్టిన రోజు సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని స్పందన అనాదాశ్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ సజ్జు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి,స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. భట్టి విక్రమార్క ఆయురారోగ్యాలతో,అష్ట ఐశ్వర్యాలతో నిండు నూరేళ్లు ఉండాలని కోరుకున్నారు.మరిన్ని ఉన్నత స్థాయి పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గూడెపు సారంగపాణి, టౌన్ ప్రెసిడెంట్ సుంకరి రమేష్, ఎండి రంజాన్, యాట్ల అశోక్, దొడ్డే నవీన్,సతీష్ రెడ్డి, అశోక్, సంపత్, ఉడుత వెంకటేష్, మహేష్ ,అంజిరెడ్డి, అఫ్రోజ్, రోమాల రాజు కుమార్, మైస సురేష్, ఫయాజ్, సోల్లు బాబా, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్లో బహుమతుల ప్రధానం



**గంభీరావుపేట జూన్ 15( మన వార్త ప్రతినిధి)** గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ గ్రామంలో శనివారం రోజున క్రికెట్ టోర్నమెంట్లో వారియర్ గ్రూప్ ఫస్ట్ ప్రైస్ సెకండ్ ప్రైజ్ సూపర్ కింగ్ గెలుచుకున్నారు వారికి కప్పులతోపాట మొదటి బహుమతులు ప్రధానం చేశారు విన్నర్ కు 5000 రూపాయలు రన్నర్ కు 3,000 రూపాయలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజారాం ప్రాథమిక సహకార సంస్థ వైస్ చైర్మన్ రామాంజనేయులు, ఎర్ర కిషన్ గౌడ్, బొల్లి మహేష్ యాదవ్, తోపాటు క్రీడాకారులుదినేష్ అక్షయ్ కమ్మరి శశాంక్ వెంకటేష్ నరేష్ ఎర్ర మల్లారం సతీష్ పాల్గొన్నారు.

# ఘనంగా కంఠమహేశ్వర్ స్వామి బోనాలు



**శంకరపట్నం,జూన్ 15(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** మండలంలోని తాడికల్ గ్రామంలో శనివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో సురమాంబ సమేత గౌడ కుల ఆరాధ్య దైవం శ్రీ కంఠమహేశ్వర స్వామి బోనాల మహోత్సవం కన్నుల పండుగగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రతి ఇంటి నుండి ఆడపడుచులు బోనం తయారుచేసి నెత్తిన బోనాలను పెట్టుకొని డప్పు వాయిద్యాల నడుమ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహిస్తూ సమీప శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయానికి చేరుకొని,వనమైసమ్మ, ఏడుతాల్ల ఎల్లమ్మ, దేవతామూర్తులకు నైవేద్యం సమర్పించి,గ్రామ ప్రజలను పిల్లా పాపలు పాడి పశువులు చల్లగా ఉండాలని తమ మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు,గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లాలో పసికునపై దారుణం..



**–అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటి అద్యక్షులు గద్దర్ అభిమానులు**

**–తీవ్రంగా ఖండిస్తున్నా తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘులుతెలంగాణ**

**–ఇలాంటి వాళ్లను బహిరంగంగా ఉరి తీయాలి..**

**మల్కాజ్గిరి జిల్లా (మన వార్త ప్రతినిధి:అంతోని)** మల్కాజ్గిరి జిల్లా అల్వాల్ అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటి, అద్యక్షులు గద్దర్ అభిమానుల ప్రధాన కార్యదర్శి సిఎల్. యాదగిరి మాట్లాడుతూ.పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లిలో 6ఏళ్ల బాలికపై అత్యాచారం,హత్య..కాట్నపల్లిలోని ఓ రైస్ మిల్ లో పని చేస్తున్న బలరాం, సమీపం లో చెట్ల పొదల్లోకి తీసుకెళ్లి బాలికపై అత్యా చారం చేసి తదనంతరం హత్య..ఈ సంఘటనను అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటి , గద్దర్ అభిమానుల సంఘం, మరియుజజ్జనక కళా మండలి, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘులు తీవ్రంగా ఖండిస్తున్నాయి పోలీస్ అదుపులో ఉన్న నిందితుని ప్రజల ముందు ఉరి తీయాలని పోలీస్ అదికార్లను. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర డిమాండ్ చేస్తున్నావ్ ఎందుకంటే కోన్ని 6సం ల ముక్కు పచ్చాలారని పసికూనలపై ఈ రేపిస్టులు,మానభంగాలు,హత్య చారాలు, చేస్తూనే ఉన్నారు, ఎన్ని చట్టాలుతేచ్చిన, ఎన్ని శిక్షలు వేసిన ఈ వ్యభిచారులల్లో, దుర్మార్గులల్లో, ద్రుష్టిలల్లో, మార్పు రావడంలేదు. అందుకోసం జైల్లల్లో కాదు, చట్టానికి కోత్త అమేండ్ మేంట్ తేచ్చి అయిన ఈ దో%శీ%గ నా కోడుకికి బహిరంగ ఉరి శిక్ష వేస్తే చూసే ప్రతి ఒక్కరి కీ భయం పుడుతుంది అప్పుడైన మారవచ్చు అని (జి డి ఏ ఎన్), (ఓపి సిఎల్సి ),(జె జె కె ఎం),(టీజీ ఏ వై ఎ న్ ), ల ం బా వి న ు ్నా ం ం ం . సి.యల్.యాదగిరి,ప్రదానకార్యదర్శి, అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటి, అద్యక్షులు గద్దర్ అభిమానుల సంఘం,బి.వేంకటేష్, కన్వీనర్, డోలక్ విజయ్,కో – కన్వీనర్, జజ్జనక కళా మండలి. సి హెచ్. అవిలయ్య,అద్యక్షులు, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం. డిమాండ్ చేశారు.

# నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలల గుర్తింపు రద్దుచేయాలి



**జమ్మికుంట, జూన్ 15( మన వార్త ప్రతినిధి):** ప్రైవేట్ విద్యాసంస్థలు అధిక ఫిజులతో,పుస్తకాల మోతతో విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలల గుర్తింపు రద్దుచేయాలని అన్నం ప్రవీణ్ మండల విద్యాధికారి వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం ప్రవీణ్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను జీవోలను పెడచెవిన పెడుతూ ప్రైవేటు విద్యాసంస్థలు నిర్లక్ష్య వైఖరితో విద్యార్థులను తల్లిదండ్రులను తీరని నష్టానికి గురి చేస్తున్నాయని అన్నారు.ప్రైవేట్ విద్యా సంస్థలు విద్యాశాఖ ఆదేశాల మేరకు విద్యా కమిటీ సమక్షంలో ఫీజులను నిర్ణయించాలి తప్ప, లాభార్జనే ధ్యేయంగా,వారి ఇష్టారాజ్యంగా ఫీజులు నిర్ణయించుకొని తల్లిదండ్రుల పాలిట శాపంగా మారాయి అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వ అనుమతి లేకుండా పెద్ద పెద్ద అక్షరాలతో రంగురంగుల డిజైన్లతో, సీబీఎస్ఈ, ఐఐటి, మెడికల్, ఫౌండేషన్ కరికులం అంటూ ప్రచారాలు నిర్వహిస్తూ విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షింపజేస్తూ వారి పాఠశాలలో చేర్చుకొని కనీస ప్రమాణాలు పాటించకుండా అర్హత లేని సిబ్బందిచే బోధిస్తూ నాణ్యతలేని విద్యను విద్యార్థులకు అందిస్తూ విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు.వెంటనే ప్రభుత్వం నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్నటువంటి ప్రైవేటు పాఠశాలల మీద చర్యలు తీసుకోకపోతే తదుపరి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాద చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ లా విద్యార్థి అన్నం ప్రవీణ్ తో పాటు బిజిగిరి శ్రీకాంత్, గైకోటి రాజు, బుడిగే శ్రీకాంత్, కారింగుల రాజేందర్, పచ్చిమట్ల భాను, యేబూషి అజయ్, దిలీప్, పోతరాజు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ మోర్చా తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి జన్మది వేడుకలు



**మల్కాజ్గిరి జిల్లా (మనవార్త ప్రతినిధి: అంతోని)** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మరియు కేంద్ర మంత్రివర్యులు జి. కిషన్ రెడ్డి జన్మదినాన్ని ఎస్సీ మోర్చా తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్.ప్రధాన కార్యదర్శి కాంతి కిరణ్.చంద్రశేఖర్.నందరాజ్.పద్మిని తదితరులు సభ్యులు హాజరయ్యారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తీన్మార్ మల్లన్న టీం కమిటీ కన్వీనర్ సన్మానించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



**భద్రాద్రికొత్తగూడెం ,జూన్ 15 (మనవార్త ప్రతినిధి పాలుగున)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తీన్మార్ మల్లన్న టీం కమిటీ కన్వీనర్ అజయ్ ఈరోజు ఉదయం తీన్మార్ మల్లన్న హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది పట్టబద్దుల ఉప ఎన్నికల్లో ఎమ్మెల్సీ గా గెలుపొందిన అనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు .అనంతరం తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అజయ్ టీం బాగా కష్టపడ్డదని వాళ్ళందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను మీరు నా గురించి చాలా కష్టపడ్డా రూ నేనెప్పుడూ మీకు రుణపడి ఉంటారని అన్నారు ఈకార్యక్రమంలో అజయ్ కి పూలమాలతో సత్కరించారు

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించండీ..

**–ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి...**



**జమ్మికుంట, జూన్ 15( మన వార్త ప్రతినిధి):** నియోజకవర్గంలోని ప్రాథమిక పాఠశాలలు,ఉన్నత పాఠశాలలు 5 మండలాల మండల విద్యాధికారి లు, ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్లు, అన్ని ప్రాథమిక పాఠశాలలు ప్రధానోపాధ్యయులతో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు.హుజురాబాద్ నియోజకవర్గంలో పాఠశాలలు ప్రారంభం అవుతున్న సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూవిద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చినప్పుడు వారి జీవితం మారతుందని,ప్రజా ప్రతినిధిగా మేము,ఉపాధ్యాయులు శ్రద్ధ చూపినప్పుడే వారికి మంచి జరుగుతుందని చెప్పారు.కొత్తగా వచ్చిన ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఇచ్చిన మాట ప్రకారం పారిశుద్య సిబ్బందిని, ఉచిత కరెంటు ఇవ్వాలని ముఖ్యమంత్రి ని కోరారు.డీఎస్సీలో 25వేల ఖాళీలు భర్తీ చేస్తామని చెప్పి 11వేల ఖాళీలకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చారు.తల్లిదండ్రుల ఆలోచనకు అనుగుణంగా గత ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టి విద్యార్థులకు మెరుగైన విద్య అందించింది కావునా విద్యార్థులు తెలుగు మీడియంలోనే కాకుండా ఇంగ్లీష్ మీడియంలో చదువుకునే అవకాశం ఉంది కాబట్టి తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు నా వంతు కృషి నిత్యం ఉంటుందని హామీ ఇచ్చారు. గత సంవత్సర హుజురాబాద్ నియోజకవర్గం పదో తరగతి ఫలితాలలో రెండో స్థానంలో నిలిచింది. ఈ ఏడాది మొదటి స్థానంలో నిలవాలి అందుకు అందరం కృషి చేయాలని చెప్పారు.హుజురాబాద్ నియోజకవర్గంలో నిరంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అభివృద్ధి కోసం కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నాన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ చెర్మెన్ కనుమళ్ల విజయ ,మున్సిపల్ చెర్మెన్ గందె రాధికా శ్రీనివాస్, రాజేశ్వర రావు,ఎంపీపీ రాణి సురేందర్ రెడ్డి ,జడ్పీటీసీ బక్కారెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు.

# రమ్యకృష్ణ 30ఏళ్ల సినీ ప్రయాణం..



రమ్యకృష్ణ తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచేయం అవసరంలేని పేరు. ఇప్పుడున్న సినీ ప్రియులకు ఆమె ఓ శివగామి. కానీ 90' అడియన్స్ కు కంటిచూపుతోనే భయపెట్టే ఓ నీలాంబరి.నిజమే మరీ.. అందమే కాదు.. కళ్లతోనూ అద్భుతంగా నటించే హీరోయిన్. ఎలాంటి పాత్రకైనా తనదైన నటనతో ప్రాణం పోసే నటి. ఎన్నో లు.. మరెన్నో పాత్రలు ఆమెను తెలుగు వారికి దగ్గర చేశాయి. 1967 సెప్టెంబర్ 15న చెన్నైలో జన్మించిన రమ్యకృష్ణ.. 1990 నుంచి 2000 వరకు దాదాపు దశాబ్ద కాలంపాటు తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీలో అనేక ల్లో నటించి మెప్పించింది. చిన్న వయసులోనే నటిగా సినీరంగంలోకి అడుగుపెట్టి ఎనిమిదో తరగతి చదువుతూనే వెల్లై మనసులో ప్రధాన పాత్ర పోషించింది. ఆ తర్వాత బాల మిత్రులు తో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమయ్యింది. తెలుగులో దాదాపు అందరు స్టార్ హీరోలతో నటించింది. మెగాస్టార్చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేశ్, నాగార్జున, రాజశేఖర్, మోహన్ బాబు వంటి స్టార్ హీరోలతో స్క్రీన్ షేర్ చేసుకుంది.హీరోయిన్ గానే కాకుండా విలన్ క్యారెక్టర్స్ కూడా అదరగొట్టింది. రజినీకాంత్, సౌందర్య జంటగా నటించిన నరసింహ లో నీలాంబరి పాత్రలో అద్భుతమైన నటనతో కట్టిపడేసింది. ఈ రమ్యకృష్ణకు మంచి పేరు తెచ్చిపెట్టింది. చాలాకాలం పాటు కథానాయికగా నటించిన రమ్యకృష్ణ యంగ్ హీరోల ల్లో స్పెషల్ సాంగ్స్ చేసింది. ప్రస్తుతం తల్లిగా నటిస్తుంది. దాదాపు 30 ఏళ్లకు పైగా సినీ పరిశ్రమలో కొనసాగుతుంది రమ్యకృష్ణ. యంగ్ రెబల్ స్టార్ప్రభాస్, రాజమౌళి కాంబోలో వచ్చిన బాహుబలి లో శివగామి పాత్రలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంది.

## గంజాయి విక్రయాలపై కఠిన చర్యలు తప్పవు...



**-రామగుండం సిపి**

**మంచిర్యాల్ జూన్ 15 (మన వార్త ప్రతినిధి)**
మందమర్రి పట్టణంలో రావాలి కానీ రాజన్నవాడ ఎస్సీ ఎస్టీ కాలనీ జిల్లాలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు.ఒకవైపు ప్రభుత్వం గుట్కా, అంబార్, తదితర మత్తు పదార్థాలు నిషేధించినప్పటికీ ఏదేచ్ఛగా విక్రయిస్తున్నారు. దీనితో యువత మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారు. మత్తులో ఏం చేస్తున్నారు తెలియని పరిస్థితులు నెలకొని నేర చరిత్రకు అలవాటు పడుతున్నారు. ఇది ఏమిటని కుటుంబ సభ్యులు తల్లిదండ్రులు అడిగితే దాడులకు సైతం తెగబడుతున్నారు. వారిని విచారించగా పలు ఆసక్తికరమైనటువంటి విషయాలు వెలుగు చూశాయి.రామగుండం సిపి శ్రీనివాస్ పోలీసులు నీకోసం లాంటి కార్యక్రమాలను ప్రవేశపెట్టి యువతను సన్మార్గంలో నడిపించే కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు. మారుమూల గ్రామాలలో యువతకు కీరా సామాగ్రిని అందజేసి క్రీడాల్లో రాణించడం ద్వారా మంచి భవిష్యత్తు ఉంటుందని తెలియజేస్తున్నారు. అంతేకాకుండా ఆయా పోలీస్ స్టేషన్లో పలు కేసులు ఉన్నటువంటి యువతకు ప్రత్యేక కౌన్సిలింగ్ ఇచ్చి క్రమశిక్షణ కలిగి ఉంటే కేసులు తొలగిస్తామని కూడా తెలియజేస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లో ఉంది మంచిర్యాలకు గంజాయి ప్రభుత్వ నిషేధిత మత్తు పదార్థాలు తీసుకువచ్చే వారితోపాటు విక్రయించే వారిపై ప్రత్యేక నిఘాపెట్టినట్లు కూడా తెలుస్తుంది. చేతికొచ్చిన బిడ్డలు వృద్ధాప్యంలో ఉద్ధరిస్తారనుకుంటే కళ్ళముందే మత్తులో పిచ్చివాళ్ళుగా మారుతున్న పిల్లలను చూసి తల్లిదండ్రులు బోధిస్తున్నారు. ఏది ఏమైనా పోలీసులు ఇకనుండి మత్తు పదార్థాల విక్రయదారుల పై ఉక్కు పాదం మోపెందుకు ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దించినట్లు తెలుస్తోంది.

## జమ్మికుంటలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పుట్టినరోజు వేడుకలు..



**జమ్మికుంట, జూన్ 15 (మన వార్త ప్రతినిధి )**
తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా జమ్మికుంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో జమ్మికుంట అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో భట్టి విక్రమార్క ఉన్నత పదవులు పొందాలని వారికి ఆయురారోగ్యాలు ఇవ్వాలని ఆ భగవంతున్ని ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ సజ్జు పొన్నగంటి రవీందర్,కామిశెట్టి మల్లయ్య,గుల్లి సతీష్,మండల ఎస్సీ సెల్ నాయకులు రాచపల్లి రమేష్, శ్రీనివాస్,ఊడుగుల మల్లయ్య,తోట స్వప్న,తిరుపతి,శ్రీనివాసు, దుగ్గల భాస్కర్,మొలుగూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలు విక్రయిస్తే ఉపేక్షించేది లేదు..



**-సీఐ శ్రీధర్ రెడ్డి..**
మందమర్రిలో మత్తు పదార్థాలు ఎవరు విక్రయించిన ఉపేక్షించి పరిస్థితి లేదు. ప్రభుత్వం మత్తు పదార్థాల క్రయ,విక్రయాలపై సీరియస్ గా ఉందన్నారు. ఇప్పటికే మందమర్రిలో గతంలో మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారికి కౌన్సిలింగ్ ఇస్తున్నాం అన్నారు . పక్క రాష్ట్రాల నుండి గంజాయి ఇతర మత్తు పదార్థాలు తీసుకువచ్చిన వారిని అరెస్టు చేశాం అన్నారు . యువతను సన్మార్గంలో నడిపించే కార్యక్రమాలకు తమ సీపీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పలు కార్యక్రమాలు చేపడుతున్నాం అన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయించే వారి వివరాలు తెలుపుతే గోప్యంగా ఉంచుతాం అన్నారు . ప్రజాహితమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని అన్నారు.

# క్షమాపణలు కోరిన అనసూయ..!



యాంకర్ గా కెరియర్ ను మొదలు పెట్టి యాంకరింగ్ రంగంలో మంచి స్థాయికి వెళ్లిన అనసూయ ఆ తర్వాత సినిమాల్లో అవకాశాలను కూడా దక్కించుకుంది. అందులో భాగంగా ఈమె నటించిన చాలా సినిమాలు మంచి విజయాలు అందుకోవడం అందులో ఈమె తన నటనతో కూడా ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో సినీ పరిశ్రమలో కూడా ఈమె తనకంటూ ఒక మంచి గుర్తింపును ఏర్పరచుకుంది.ఇక దానితో ఈమె చాలా సంవత్సరాల పాటు ఒక వైపు యాంకరింగ్ రంగంలో బిజీగా ఉంటూనే మరో వైపు సినిమాలను కూడా చేస్తూ వచ్చింది. ఇక ఈమెకు సినిమా అవకాశాలు భారీగా పెరగడం, పక్క ఇండస్ట్రీ నుండి కూడా అవకాశాలు రావడంతో కొంత కాలం యాంకరింగ్ రంగానికి స్వస్తి చెప్పి కేవలం సినిమాలపైనే ఫోకస్ పెట్టింది. ఇకపోతే మళ్లీ ఈమె యాంకరింగ్ రంగం లోకి ఎంట్రీ ఇవ్వబోతుంది. మరికొన్ని రోజుల్లో స్టార్ మా చానల్లో ప్రసారం కాబోయే ఓ షో కు ఈమె యాంకర్ గా వ్యవహరించబోతున్నట్లు తెలుస్తుంది. ఇకపోతే ఈమె టీవీ షో లతో , సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా సోషల్ మీడియాలో మాత్రం పోస్ట్ లు పెట్టడం ఎప్పుడూ ఆపలేదు. ఈమె సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టడం , దానికి ఎవరైనా అసభ్యకరమైన కామెంట్స్ పెట్టినట్లు అయితే వారికి కౌంటర్ ఇవ్వడం కూడా చేస్తూ ఉండేది. అందులో భాగంగా ఈమె అనేక సార్లు సోషల్ మీడియా వేదికగా కొంత మంది తో గట్టిగా వాగ్వాదానికి దిగిన సందర్భాలు కూడా అనేకం ఉన్నాయి. ఇకపోతే తాజాగా ఈ నటి కం యాంకర్ ఓ విషయంలో క్షమాపణలు తెలిపింది. అది ఎందుకు అనుకుంటున్నారా ... తాజాగా ఈ బ్యూటీ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ ... ఇన్ని రోజుల పాటు సినిమా షూటింగ్ లతో చాలా బిజీగా సమయాన్ని గడిపాను. దాని వల్ల సోషల్ మీడియాలో ఎక్కువ పోస్ట్ లు చేయలేదు. అలాగే సోషల్ మీడియాలో పెద్దగా యాక్టివ్ గా లేను. ఆ విషయంలో నన్ను అభిమానులారా క్షమించండి అని ఈమె సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేసింది. ఇలా అనసూయ సోషల్ మీడియాలో యాక్టివ్ గా లేనందుకు క్షమాపణలు కోరింది.

## వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు...




**జమ్మికుంట, జూన్ 15 (మన వార్తా ప్రతినిధి )**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో నిరుపేదలకు వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మురికి పూర్ణిమ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు మురికి పూర్ణిమ మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశాల మేరకు జమ్మి కుంట వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యం లో డాన్ టూ డస్క్ కార్యక్రమంలో భాగంగా శనివారం పట్ట ణంలో ఉదయం సూర్యోదయం నుండి మొదలుకొని సూర్యా స్తమయం వరకు వివిధ రకాలుగా సేవలు అందించినట్లు ఆమె తెలిపారు. ఉదయం పట్టణంలోని పలు ఆలయాల్లో పూజలు నిర్వహించామని అనంతరం విధి నిర్వహణలో భాగంగా ప్రజలకు సేవ చేస్తున్న పలువురు పోలీసులకు సన్మానం చేయడం జరిగిందని ఆమె తెలిపారు. అనంతరం పట్టణంలోని పలువురు వీధి వ్యాపారులకు ఎండ వేడిమి, వర్షానికి తడవకుండా పెద్ద గొడుగు లను వారికి అందిం చినట్లు ఆమె తెలిపారు. అంతేకాకుండా తోపుడుబండ్లపై వ్యాపారం చేసుకుని ఒక నిరుపేద కుటుంబానికి జీవనోపాధికి తోడ్పాటు అందించినట్లు ఆమె తెలిపారు. దీనితోపాటు స్పందన అనాథ శ్రమంలో చదువుతున్న అనాథ పిల్లలకు పుస్తకాలు పెన్నులు పెన్సిల్లు అందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేషన్ వైస్ ప్రెసిడెంట్ మాడ వెంకట సుబ్బారావు తో పాటు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ అల్లంకి లచ్చయ్య హాజరై మాట్లా డుతూ, సమాజ సేవలో వాసవి క్లబ్బులు ముందు ఉంటా యని ఆర్యవైశ్యుల తోపాటు సమాజంలోని పేదలకు ఎప్పటి కప్పుడు తమ వంతు సహాయ సహకారాలు అందించడం గొప్ప విశేషమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి గంప సురేందర్ రీజనల్ సెక్రటరీ గందె ప్రవీణ్ జోనల్ చైర్మన్ అయిత రమాదేవి ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డి నేటర్ తంగళ్ళపల్లి రాజా భాస్కర్ జిల్లా బాధ్యులు వ్యాంసాని రమేష్ ఆకినపల్లి శ్రీనివాస్ తో పాటు జమ్మికుంట వాసవి వనిత క్లబ్ ప్రధాన కార్యదర్శి యాంసాని భాగ్యలక్ష్మి కోశాధికారి మాడిశెట్టి రేవతి తోపాటు వాసవి వనిత కుటుంబ సభ్యులు పలువురు మహిళలు పాల్గొన్నారు.

## టోర్నీ నుంచి నిష్క్రమించిన పాక్..!




తొలిసారిగా టీ20 ప్రపంచకప్ ఆడుతున్న అమెరికా క్రికెట్ జట్టు అద్భుతం చేసింది. ధైర్యమైన ఆట, అదృష్టం సహాయంతో అమెరికా T20ప్రపంచ కప్ 2024 సూపర్ 8కి చేరుకుంది. గత ఎడిషన్‌లో ఫైనల్‌కు చేరిన పాకిస్థాన్ జట్టు గ్రూప్ దశ నుంచే నిష్క్రమించింది. జూన్ 14 (శుక్రవారం) అమెరికా తన చివరి గ్రూప్ మ్యాచ్‌లో ఐర్లాండ్‌తో తలపడాల్సి ఉంది. అయితే వర్షం కారణంగా ఒక బంతి కూడా పడకుండానే మ్యాచ్ రద్దు కావడంతో ఇరు జట్లకు ఒక్కో పాయింట్ లభించింది. గ్రూప్-ఎలో రెండు మ్యాచ్‌లు గెలిచిన అమెరికా జట్టు 5 పాయింట్లతో తదుపరి రౌండ్‌కు చేరుకుందిICC T20 వరల్డ్ కప్ 2024లో 30వ మ్యాచ్ శుక్రవారం అమెరికా- ఐర్లాండ్ మధ్య ఫ్లోరిడాలో జరగాల్సి ఉంది. కానీ వర్షం కారణంగా ఫీల్డ్ తడిగా ఉండటంతో మ్యాచ్‌లో టాస్ నిర్వహించకుండానే మ్యాచ్ రద్దు చేశారు. మ్యాచ్ రద్దు తర్వాత అమెరికా చరిత్ర సృష్టించి సూపర్-8కి అర్హత సాధించింది. దీంతో భారత్ తర్వాత గ్రూప్-ఎ నుంచి సూపర్-8కి అర్హత సాధించిన రెండో జట్టుగా అమెరికా నిలిచింది. అమెరికా రెండో రౌండ్‌కు చేరిన తర్వాత పాకిస్థాన్ జట్టు ఇప్పుడు సూపర్-8 రేసు నుండి నిష్క్రమించింది. అమెరికా జట్టు ఇప్పుడు %u%20 ప్రపంచకప్ 2026 కూడా ఆడే ఛాన్స్ కొట్టేసింది.లీగ్ దశలో కెనడాను ఓడించి ఆపై సూపర్ ఓవర్‌లో పాకిస్థాన్‌ను ఓడించి అమెరికా ఘన విజయం పొందింది. ఐర్లాండ్‌తో మ్యాచ్ రద్దయ్యాక అమెరికాకు ఒక పాయింట్ లభించి నాలుగు మ్యాచ్‌ల్లో రెండు విజయాలు, ఒక ఓటమి, ఒక్క మ్యాచ్‌లో ఫలితం లేకపోవడంతో ఐదు పాయింట్లతో సూపర్-8లోకి ప్రవేశించింది. దీంతో గ్రూప్-ఎ నుంచి పాకిస్థాన్, కెనడా, ఐర్లాండ్ జట్లు టోర్నీ నుంచి నిష్క్రమించాయి. అమెరికా ఆ తర్వాత భారత్‌తో జరిగిన తొలి రెండు మ్యాచ్‌ల్లో పాకిస్థాన్ ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. మూడో మ్యాచ్‌లో కెనడాపై జట్టు 7 వికెట్ల తేడాతో విజయం సాధించి 2 పాయింట్లు సాధించింది. అయితే అమెరికా-ఐర్లాండ్ మ్యాచ్‌ను వర్షం వాష్ అవుట్ చేయడంతో తదుపరి రౌండ్‌కు చేరుకోవాలనే పాక్ జట్టు ఆశలు గల్లంతయ్యాయి. గ్రూప్ దశ చివరి మ్యాచ్‌లో పాకిస్థాన్ గెలిచినా గరిష్టంగా 4 పాయింట్లు మాత్రమే పొందగలుగుతుంది. పాకిస్థాన్ జట్టు ఇప్పుడు జూన్ 16న ఐర్లాండ్‌తో తన చివరి గ్రూప్ స్టేజ్ మ్యాచ్ ఆడనుంది. ఇది కేవలం పాక్ జట్టుకు నామమాత్రపు మ్యాచ్.